అందమైన ఉంగరాలు స్వచ్ఛమైన వజ్రాలవి
బొ పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రథస్ బజారు, మద్రాస్-3.

ఉదయం
విజయవాడ
సోమవారం
21—11—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 226
పుటలు : 4
వెల : 25 పైసలు

5 సంగ్లోరంలో
ఫ్యాషన్ ఆభరణములు
ఫ్యాషన్ గోల్డు కవరింగ్ వర్కు
చిలకలపూడి నం. మచిలీపట్నం-2.

వ్యవసాయోత్పత్తి పెంపుదలకు అధిక ప్రాధాన్యం; రాష్ట్రపతి ఉద్బోధ: గోదావరిపై రైలు—రోడ్ వంతెనకు ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

రాజమండ్రి, నవంబరు 20 : వ్యవసాయ రంగం పునాదులు గట్టిపడితేనే పారిశ్రామిక రంగం సుస్థిరపడుతుందని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్ నేటి ఉదయం ఇక్కడ గోదావరిపై నిర్మించిన 2.9 కిలోమీటర్ల రైలురోడ్డు వంతెనకు ప్రారంభోత్సవం చేస్తూ వక్కాణించారు. రు. 12.2 కోట్ల వ్యయంతో వంతెన నవీనీకరణ చేయడానికి ఇంజనీర్లు అనుసరించిన ఆధునిక పద్ధతులు అత్యంత గర్వకారణమైనవని రాష్ట్రపతి పేర్కొంటూ ప్రజలు ధైర్యంతో, దృఢసంకల్పంతో, అచంచల విశ్వాసంతో పురోగమించ గలరని, అనడానికి ఇది చక్కని ప్రతీక అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

గ్రామీణ ప్రజ మరింతసౌఖ్యవంతమైన జీవితాన్నిగడపగలిగేందుకు వీలుగా భారత్ అర్థికాభివృద్ధి ఫలితాలు గ్రామ సీమలకు అందేట్టు చూడవలసివున్నదని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ నేడు పేర్కొన్నారు.

ఈ లక్ష్య సాధనకు దేశంలోని స్త్రీ పురుషులందరి మద్దతు, సహకారం అవసరం. ఇది మనకొక సవాలు వంటిది. ఈ సవాలును మనం సాహసంతో, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొందాం" అని ఆయన అన్నారు.

వ్యవసాయోత్పత్తి పెంపుదలకు, గ్రామీణ కుటీర పరిశ్రమల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వవలసి వున్నదని శ్రీ ఫక్రుద్దీన్ సూచించారు. పెద్ద పరిశ్రమలు అభివృద్ధి చెందినంత మాత్రాన కోట్లాది భారతీయుల సమస్య పరిష్కారంకాదు. అల్ప పరిశ్రమలు—పెద్ద పరిశ్రమల అభివృద్ధి తులనూనంగా సాగాలి. ఇవి రెండూ ఒకదానికొకటి ఆధారపడి వున్నవి" అని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు ముఖ్య మంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతవహించారు.

పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు స్వాగతం చెప్పారు.

అంతకు ముందు రాష్ట్రపతి భారత వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో హైదరాబాదు నుండి ఇక్కడికి సమీపంలోని మధురపూడి విమానాశ్రయంలో దిగారు. ఆయన వెంట ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, రైల్వేబోర్డు చెయిర్మన్ శ్రీ బరీ, దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజరు శ్రీ రాజన్, ప్రభృతులు ఉన్నారు.

విమానాశ్రయం వద్ద 'రాష్ట్రపతికి మంత్రులు శ్రీ బత్తిన సుబ్బారావు, శ్రీ చనుమోలు వెంకటరావు, తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. బి. కె. సత్యనారాయణరావు కలెక్టరు శ్రీ రంగాచారి, పలువురు పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు వేలాది ప్రజానీకం స్వాగతం చెప్పారు.

మధురపూడి విమానాశ్రయం నుండి రాజమండ్రి కొత్తరైలురోడ్డు వంతెనవరకు రోడ్డు కిరువైపులా వేలాది ప్రజలు స్త్రీలు, పిల్లలు, పురుషులు, రాష్ట్రపతి ప్రభృతులకు అపూర్వ స్వాగతం ఇచ్చారు.

రాజమండ్రి రైల్వేస్టేషన్ రోడ్డు వంతెన విభాగానికి రాష్ట్రపతి ఈ ఉదయం సరిగ్గా గం. 10—15 ని. లకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కొత్తరోడ్డు వంతెనపై కొవ్వూరు వెళ్లారు. కొవ్వూరులో సరిగ్గా గం. 10—28 ని.లకు రైలు వంతెన విభాగానికి ప్రారంభోత్సవం చేసి, రాజమండ్రి స్టేషనుకి రైలులో వచ్చారు. అక్కడ నుండి లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. రాజమండ్రి, కొవ్వూరు పట్టణాలు ఇవాళ ఉత్సవ శోభను సంతరించుకున్నాయి. ఆశేష జనం రోడ్డు పైన, చెట్లపైన, గోడలపైనగోదావరిఒడ్డున నిలబడి తమకు నూతన శోభను ఉజ్వల భవిష్యత్తును ప్రసాదించిన రైలురోడ్డు వంతెన ప్రారంభోత్సవాన్ని తిలకించారు.

రాష్ట్రపతి తమ ప్రసంగంలో ఇలా అన్నారు.:

"గోదావరి నదిపై రైలు— రోడ్డు వంతెనను ప్రారంభోత్సవం చేసేందుకు ఇక్కడకు రావడం నాకు సంతోషంగా వుంది. అసలు యాభయేళ్లకు పూర్వమైన ఈ రైలు— రోడ్డు వంతెన నిర్మాణం పూర్తి కావడంలో, ఈప్రాంతంప్రజల చిరకాలవాంఛ నెరవేరి రాష్ట్ర ప్రగతి, అభ్యుదయానికి దోహదకరి అయింది. ఈ అర్థులు నిజమైనవి సాధించడంకు రైల్వేమంత్రిత్వ శాఖకు, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ప్రభుత్వానికి నా అభినందనలు తెలియజేస్తున్నాను.

"అతి నైపుణ్యంతో పని చేసిన ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, సిబ్బంది, కార్మికులను కూడా నేను అభినందిస్తున్నాను. భారతీయ ఇంజనీర్లు వంతెనల నిర్మాణంలో అత్యాధునికమైన ఇంజనీరింగ్ పద్ధతులు అవలంబిస్తున్నారు. వంతెనల నిర్మాణంలో చరిత్రలో వీరు అత్యంత గణనీయమైన విజయాలు సాధించారు. అత్యాధునికమైన "కాంటిలివర్ పద్ధతి" ద్వారా నిర్మించిన ఉక్కు చూలాల కోసం భారత్‌లో తయారైన "హైటెన్సైల్ స్టీల్"తో నిర్మించిన తొలి వంతెన ఇది అని తెలుసుకుని నేను ఎంతో సంతోషించాను. ఇది గర్వించదగిన ఇంజనీరింగ్ సాధన. ఈ వంతెన నిర్మాణం సాహసం, కృత నిశ్చయం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్న జాతి ఉత్సాహానికి ప్రతీకగా నేను భావిస్తున్నాను."

"స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం భారత రైల్వేలు దేశ ఆర్థిక, సాంఘిక, పారిశ్రామికాభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించాయి. పెద్ద పెద్ద నదుల పై వంతెనలు కట్టాయి. మారుమూల ప్రాంతాలకు సత్వర గతిని పట్టణాలు, నగరాలతో సన్నిహిత సంబంధాలు కలుగ జేశాయి. ఈ వంతెన ఈ ప్రాంతంలో ప్రయాణపు రద్దీ అవసరాలు తీర్చి, భారత రైల్వేలలో రద్దీఎక్కువగా వుండే ట్రంక్ మార్గాలలో ఒకటైన మద్రాసు— కలకత్తా మార్గంలో రవాణా ఇబ్బందులను తొలగించగలదని తెలుసుకొని నేను సంతోషించాను"

"సుదీర్ఘమైన భారత దేశ చరిత్రలో గొప్ప ఉద్యమాలన్నింటికీనూ లంధ్రులు పాల్గొనడమే కాకుండా రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక రంగాల్లో ఉత్తర— దక్షిణాది ప్రాంతాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు. గోదావరినది ఒడ్డున గల ఈ రాజమహేంద్రవర పట్టణం వందలాది సంవత్సరాలుగా అధ్యయనంకళలు, వాణిజ్య, సాంస్కృతిక రంగాలకు నిలయమై వున్నది.

ఆంధ్రజాతి రక్షణలో ఒకరు, ఈ ప్రాంతపు వాసి అయిన వీరేశలింగం సంఘ సంస్కరణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన వ్యక్తి. సాంఘిక న్యాయ సాధనకు, స్త్రీ విద్యాభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారు. ఈ కాలంలో సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఎన్నో దురాచారాలు, మూఢనమ్మకాలతో పోరాటం జరిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు మహాత్మాగాంధి చైతన్య వంతమైన నాయకత్వం కింద సాగిన చరిత్రాత్మకమైన స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత తమ సోదర భారతీయులతో కలిసి దేశాభ్యుదయ కృషిలో ప్రముఖస్థానం వహిస్తున్నారు.

"ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాల్లో గణుతికెక్కిన పలువురు ప్రముఖులు ఆవిర్భవించారు. వీరు రాజకీయ రంగంలో ఉన్నత స్థానాలను అలంకరించి, నవభారత నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించారు. గత 25 సంవత్సరాల కాలంలోను మనం మన భవిష్యత్ జనులను పెంపొందించుకొని, భారత దేశాన్ని శాంతి, సంపదలతో పరిఢిల్లే పుణ్య భూమిగా రూపొందించడానికి యత్నిస్తున్నాము. మనం పారిశ్రామికీకరణ పథంలో గట్టి పునాది వేసుకొనగలిగాం. పెక్కు భారీ పథకాలను అమలు జరుపుకొనగలిగాం."

"కుల, వర్గ, వర్ణ భేదాలు లేకుండా ప్రతి పౌరునికి సమాన హక్కులు పొందే లౌకిక, ప్రజాస్వామ్య సోషలిస్టు వ్యవస్థను మనం పునాదులు వేసుకున్నాం. వ్యవసాయం, పరిశ్రమలు , సాంకేతిక, విజ్ఞాన శాస్త్ర రంగాల్లో శీఘ్రగతిని అభివృద్ధి సాధించాం. మనం సాధించిన ప్రగతి గర్వించదగినదే కాని, మనం రాజకీయ స్వాతంత్ర్యంతో పాటు, ఆర్థిక స్వాతంత్ర్యం కూడా సాధించాలని చెప్పకోగలగడానికి ఇంకా చాలా కృషి చేయాల్సి వుంది. మన ప్రణాళిక లన్నీ ఈ లక్ష్య సాధనకు ఉద్దేశించినవే. నేడు మనం చేసే కృషిని బట్టి మన భవిష్యత్తు నిర్ణయమవుతుంది.

"మన దేశాన్ని స్వయం సమృద్ధం చేయడానికి, మన ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించే ఉద్దేశంలో మనం పేరిక, మధ్యతరగతి పరిశ్రమలు నెలకొల్పాం. అయితే పెద్ద పరిశ్రమలు అభివృద్ధి చెందినంత మాత్రాన దేశంలోని కోట్లాది ప్రజల సమస్య పరిష్కారం కాదని గుర్తుంచుకోవాలి. వ్యవసాయోత్పత్తి, ఉత్పాదకశక్తి పెంపుదలకు మనం అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. గ్రామీణ, కుటీర పరిశ్రమలలో కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి చేశారు. మనప్రజలకు నిశ్చితకాశాలు కుముగదేయాలని మనం హామీనిస్తున్నాం. పెద్ద పరిశ్రమలు , మధ్య పరిశ్రమలు తులనూనంగా అభివృద్ధి పెంచేట్టు చూడాలి. ఇవి రెండు ఒక దానిపై మరొకటి ఆధారపడి వున్నది. అనుబంధమైనవి."

"మీ ప్రాంతం దేశంలోని అత్యంత సారవంతమైన ప్రాంతాలలో ఒకటి. ఇక్కడ చాలా సంటలు, ఫలాలు పుష్కలంగా పండుతాయి. మీ పనులను — అంగబలాన్ని, మన్నుపులను పూర్తిగా వినియోగించుకొనగలిగేందుకు వీలుగా వీరు ఇక్కడ వ్యవసాయ ఆధారమైన పరిశ్రమలు అధికంగా నెలకొల్పాలి. మన పెరుగుతున్న జనాభాకు అధికంగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఇది తోడ్పడుతుంది. మన వ్యవసాయ రంగం పునాదులు గట్టిగా లేకపోతే, పారిశ్రామిక రంగానికి కూడా గట్టి పునాది ఏర్పడదు. మనం ఆహార రంగంలో విఫలమైతే, అన్ని తలక్రిందులవుతాయి. మన వ్యవసాయరంగం పటిష్టంగా వుండి, స్వయం సమృద్ధి సాధించగలిగితే, పారిశ్రామిక రంగంలో కూడా మనం సత్వరాభివృద్ధిని సాధించడం తేలిక అగాలదు.

"ప్రగతిశీలకము, సౌభాగ్యవంతమైన భారతదేశ నిర్మాణం అత్యంత సాహసోపేతమైన చర్య. ఈ అద్భుత లక్ష్య సాధనలో మనం నిరుగ్గులమై వున్నాము. దీనికి ప్రజల సమైక్య కృషి అవశ్యం అవసరం. దేశసేవకు మనం పునరంకితులం కావాలి. మనంగతంలో సాధించిన విజయాలను స్మరణకు తెచ్చుకొని, ఉత్సాహం తెచ్చుకొని, మనం సాధించవలసిన అడ్డంకులను అనుసరిద్దాం. ఎన్ని కష్టాలు వచ్చినా, మన జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమం కొనసాగించడానికి మనం కృతనిశ్చయులమై ఉన్నాం.

"మనమంతా సంఘటితంగా నిలవాలి. మహాత్మా గాంధి నాయకత్వాన జరిపిన స్వాతంత్ర్య పోరాటపు రోజులు నాటి శౌర్యాన్ని మళ్లీ మనం అవిష్కరించాలి. మన ప్రజలు చిరకాల అభీష్టాన్ని నెరవేర్చుదరని ఆయన అన్నారు.

ఈ వంతెన నిర్మాణంపల్ల ఉత్తర, దక్షిణ దేశాలమధ్య, రైలు, రోడ్డు రవాణా ఆవసరాలు తీరి, శతాబ్దాలుగా పీడిస్తున్న రవాణా ఇబ్బందులు తొలగిపోయినందుకు తాము ఆనందిస్తున్నామని శ్రీ మిశ్రా అన్నారు. రైల్వే వ్యవస్థతో మిక్కిలి రద్దీగా ఉండే ట్రంక్ హార్గాలలో ఒకటైన మద్రాసు — హావురా మార్గంలో ఇకమీదట రాకపోకలు సాఫీగా, శీఘ్రంగా, చవుకగా నిర్వహించబడగలవన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

వంతెన నిర్మాణాన్ని పూర్తిచేయడంలో రైల్వే ఇంజనీర్లు ప్రదర్శించిన నైపుణ్యాన్ని, పెట్టుబడిని ప్రశంసిస్తూ, లోతైన గోదావరి నదీగర్భంలో పునాదులు వేయడంలోనూ, స్తంభాలు నిర్మించడంలోనూ, తదితర పనుల లోనూ ఎదురైన సమస్యలన్నిటినీ వారు పరిష్కరించగలిగారని మంత్రి అన్నారు.



లైసెన్సుల కుంభకోణం: లోక్‌సభలో నల్గురు మంత్రులపై ప్రతిపక్ష నాయకుల తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 20 : దిగువసభ రైలెనెన్సుల కుంభకోణానికి సంబంధించి సభా హక్కులకు భంగం కలిగించినందుకు, సభను ధిక్కరించినందుకు నలుగురు కేంద్ర మంత్రులను నేడు లోక్‌సభలో నలుగురు ప్రతిపక్ష నాయకులు ఒకపూట పూపారు. శ్రీ తుల్ మోహన్‌రామ్‌పై న్యాయస్థానంలో చర్యతోబాటు సభాహక్కుల సంఘంచే విచారణ జరిపించాలని వారు కోరారు.

శ్రీ టి.మాశాంకర్‌డీక్షిత్, న్యాయ శాఖా మంత్రి శ్రీ గోఖలే, దేశీయాంగ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్‌లపై ఆరోపణలు వచ్చాయి. వీరు తమ పదవులకు రాజీనామా చేయాలని వారు డిమాండు చేశారు.

ఈ సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించకపోతే సభాకార్యక్రమాలను ముందుకు సాగనివ్వబోమని ప్రతిపక్ష నాయకులు హెచ్చరించారు.

ఈ వ్యవహారానికంతటికీ పెనుపువ్వు కర్త శ్రీ ఎల్. ఎన్. మిశ్రా అని శ్రీ జ్యోతిర్మయి బోసు ఆరోపించారు.

శ్రీయుతులు మధులిమాయే, జ్యోతిర్మయి బోసు, ఎస్. ఎన్. మిశ్రా ఆటల్‌బిహారీ వాజిపాయ్ ప్రతిపాదించిన ఈ హక్కుల తీర్మానాలపై దాదాపు రెండు గంటలసేపు చర్చ జరిగింది. ఆ తర్వాత ఈ సమస్య పరిశీలనకు సభాపతి చేజేతికి నాయిదా వేశారు. తాము ఎప్పుడు బానాలంటే అప్పుడు ప్రకటన చేయడానికి సిద్ధంగా ఉన్నామని దేశీయాంగమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

పాట్నాలో సి.పి.ఐ., కాంగ్రెస్ ఉద్యమాలు విఫలం: భండారీ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 20 : బీహారులో ప్రస్తుతం సాగుతున్న ఆందోళనకు వ్యతిరేకంగా మితవాద కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్‌పార్టీ బ్రహ్మాండంగా పాట్నాలో జరిపిన సభ్యులు వస్తున్న పూరేగింపులని, బీహార్ పూర్తిగా విఫలమయిన పూరేగింపులని, బీహార్ శాసనసభ సస్పెన్షన్ జరుగుతుందంటూ ఇప్పుడు వస్తున్న వూహాజనితాలే దానికి బలుకు ఎని, అఖిలభారత జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సుందర్‌సింగ్‌భండారీ నిన్న రాత్రి ఇక్కడ ఒక బహిరంగసభలో చెప్పారు. పాట్నా పౌరులు ఈ పూరేగింపులను గురించి అసలు పట్టించుకోలేదని, కిరాయి మనుషులు ఎంతగా రెచ్చగొట్టినా వారు తమ దైనందిన కార్యకలాపాలు హుషారుగా సాగించుకున్నారని ఆయన అన్నారు.

శాసనసభను రద్దు చేయమని కోరడంలో ప్రజాస్వామ్యవిరుద్ధమయిన అంశం ఏమీలేదని ఆయన ప్రశ్నించారు. ఆందోళన కారులు తమకు అధికారం యివ్వవలసిందని అడగడంలేదని, తిరిగి ప్రజల ఆదేశం పొందవలసిందని, మాత్రమే కోరుతున్నారని, ఆయన అన్నారు. 1971—72 ఎన్నికల్లో చేసిన వాగ్దానాల అమలులో పాలకవర్గం పూర్తిగా విఫలమైనందున ఇలా కోరడం అసాధారణమయిందని ఆయన తెలిపారు. కాంగ్రెసు తన వాగ్దానాల విషయంలో నిజాయితీతో వ్యవహరించి ఉంటే, ఈనాడు ఆత్మవంచన వస్తువులకు దారుణమైన కొరత సంభవించి ఉండేది కాదని ఆయన అన్నారు. ఆంధ్ర విషయంలో కూడా కేంద్రం వైఖరి భిన్నంగా లేదు, విశాఖ ఉక్కు కర్మాగారం విషయంలోను, నదీ జలాల పంపిణీ విషయంలోను ఈ తీరుదృష్టి పరిస్థితి ఆంధ్ర కూడా గురి అవుతున్నదని శ్రీ భండారీ వివరించారు.

ఆంతరంగిక భద్రతా పరిరక్షణ శాసనం (మైసా) విషయంలో కోర్టుకు వెళ్లడానికి వీలు లేదని ఉత్తర్వు చేయడంలో నియంతృత్వ అతికారాలను ప్రభుత్వం చేపట్టడం దాదాపు పూర్తి అయిందని ఆయన అన్నారు.

బీహార్ ఆందోళన ఆధారం దేశమంతటికీ వ్యాపిస్తున్నదని, భయపెట్టి ఏ శక్తి దాన్ని అణచలేదని ఆయన అన్నారు.

సభకు నగర జనసంఘం అధ్యక్షుడు శ్రీ రంగన్‌లాల్ విజయవర్గీయ అధ్యక్షత వహించారు. మహీరాజ్ గంజ్ మండల్ అధ్యక్షుడు శ్రీ బైకరన్ వేదికను అలంకరించారు. మహీరాజ్ గంజ్ మండల్ కార్యదర్శి శ్రీ గోవిందలాల్‌రాటీ స్వాగతం పలికారు. న్యాయవాది శ్రీ భరత్‌సింగ్ వందనసమర్పణ చేశారు.

జీపు ప్రమాదంలో భండారీకి తీవ్రంగా గాయాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 20 : అఖిల భారత జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సుందర్‌సింగ్ భండారీ నేడు జీపులో అంగూర్ వెడుతుండగా గండిపేట వద్ద ప్రమాదానికి గురయి తీవ్రంగా గాయపడ్డారు. ఆయన గూటి ఎముక విరిగింది. తల వెనుక భాగానికి గాయమైంది.

ఆయనతోబాటు జీపులో రాష్ట్ర సంఘం కార్యదర్శి శ్రీ బంగారు లక్ష్మణ్‌తో మరో నలుగురున్నారు. వారు స్వల్పంగా గాయపడ్డారు.

శ్రీ భండారీని ఉస్మానియా ఆసుపత్రికి చేర్చారు. శ్రీ భండారీ ప్రభృతులు ప్రయాణం చేస్తున్న జీపు తల్లకిందులయివడం ఈ ప్రమాదం సంభవించింది.

వివిధ రాష్ట్రాల్లో అధికార్లచే 50 వేల దాడులు: 98 వేల టన్నుల అక్రమ నిల్వలు స్వాధీనం

న్యూఢిల్లీ, నవంబరు 20 : 1974 జనవరి 1 నుండి వివిధ రాష్ట్రాలలో అధికారులు జరిపిన 55000 దాడులలో సుమారు 98000 టన్నులు ఆహార ధాన్యాల దొంగ నిల్వలను బయటకు తీసినట్టు, రాజ్యసభలో కేంద్ర వ్యవసాయ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు తెలియజేశారు.

శ్రీ కె. చంద్రశేఖరన్ వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ పశ్చిమ బెంగాల్‌లో ఆహార ధాన్యాలను అక్రమంగా నిల్వ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం 3528 మందిని మీసా నిబంధనల క్రింద అరెస్టు చేసిందని, ఒరిస్సాలో 17 మందిని, తమిళనాడులో 18 మందిని అరెస్టు చేశారని కూడా మంత్రి వివరించారు.

వివిధ రాష్ట్రాలలో దాడులు జరిపిన దేశరక్షణ నిబంధనలు, మీసా నిబంధనల క్రింద మొత్తం 5392 మందిని అరెస్టు చేశారని మంత్రి చెబుతూ, అక్రమ నిల్వలను వెలికి తీయటం వలన ఆహార ధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు.

కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి సుమిత్రా కులకర్ణి ప్రసంగిస్తూ, ప్రభుత్వం సాగిస్తున్న అక్రమ ధాన్యాల వెలికి తీసే ఉద్యమం కన్నీళ్లు తుడవటానికే అన్నట్టుగా వున్నదని, దేశంలో ఎంత మేరకు ఆహార ధాన్యాలు అక్రమంగా నిల్వ ఉన్నాయో ప్రభుత్వం వద్ద అంచనాలు ఉన్నాయా అని అడిగారు. దీనికి శ్రీ షిండే సూటిగా సమాధానం చెప్పకుండా, అక్రమ నిల్వలపై అంచనాలు లేకలేనాలుగా ఉన్నాయని అన్నారు.

గోధుమ సేకరణ

ఈ సమివత్సరం నవంబరు 18 వరకు 18,60,000 టన్నుల గోధుమను సేకరించటం జరిగిందని రాజ్యసభలో కేంద్ర వ్యవసాయ సహాయమంత్రి శ్రీ షిండే నేడు తెలియజేశారు.

1974—75 రాబి సంటకాలానికి గోధుమ సేకరణకు రాష్ట్రాలలో లక్ష్యం నిర్ణయించలేదని భూమి లిమిట్సు దృష్టి రూపంలో కాకుండా వస్తురూపంలో వసూలు చేయాలని శ్రీ కృష్ణకాంత్ చేసిన సూచన ఆచరణ యోగ్యం కాదని శ్రీ షిండే అన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, నవంబరు20 : సూడాన్ అధ్యక్షుడు శ్రీ నిమెరీ ఆయన సతీసుణి ఈ నెల 26 నుండి 30వరకు భారత్‌లోపర్యటిస్తారు.

రాష్ట్రపతి శ్రీ అహ్మద్ ఆహ్వానంపై వారు భారత్ వస్తున్నారు. సూడాన్ అధ్యక్షుడొకరు భారత్‌కు రావటం యిదే ప్రథమం.

రాష్ట్రపతి హైద్రాబాద్ పునరాగమనం

హైదరాబాద్, నవంబర్ 20: గోదావరి పై రాజమండ్రివద్ద నిర్మించబడిన రైలు, రోడ్ వంతెనకు నేటి ఉదయం ప్రారంభోత్సవం చేసిన అనంతరం రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్ నేటి మధ్యాహ్నం లుక్కడకు తిరిగి వచ్చారు.

రాష్ట్రపతి ప్రయాణించిన విమానం నాగార్జునసాగర్‌డాం మీదుగా వచ్చింది.డాంపు, అంచులదాకా నీటితో నిండివున్న నిశాలమైన జగన్నుపు కొట్టి స్పిల్‌వేగేట్సగుండా ప్రవహిస్తున్న నీటిని చూసినప్పుడు తమకు ఎంతో ఆనందం కలిగిందని రాష్ట్రపతి చెప్పారు.

ఖమ్మం జిల్లా గ్రామంలో 4 ఎకరాల గంజాయి తోట

కొత్తగూడెం, నవంబరు 20 : ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ మెరుపు దాడి చేసి నిన్న ఖమ్మంజిల్లా గుండ్లరేవు వద్ద నాలుగు ఎకరాల భూమిలో గంజాయి పెంచబడుతుండడం కనుగొని, లక్ష రూపాయల విలువయిన గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నది.

ఈ దాడిని నిర్వహించిన ఇన్‌స్పెక్టర్ శ్రీ సీతారామారావు ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

భారత్ కెనడా ఒప్పందం సజీవం

న్యూఢిల్లీ, నవంబరు 20 : అణుశక్తి శాంతియుత ప్రయోజనాలకు వినియోగించే విషయంలో భారత్ కెనడా దేశాలు కుదుర్చుకున్న ఒప్పందం యింకా అమలులో ఉన్నదని లోక్‌సభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు తెలిపారు.

అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధం అవశ్యకత: ఫోర్డ్, తనాకాల ప్రకటన

టోక్యో, నవంబరు 20: అణ్వస్త్రాల వ్యాప్తిని నిరోధించడం అవసరమని అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్, జపాన్ ప్రధాని కుకెయి తనాకాలు నేడు ఆమోదించారు.

అమెరికా అధ్యక్షుని పర్యటన ముగిసిన సందర్భంలో నేడిక్కడ సంయుక్త ప్రకటన వెలువడింది.

అణ్వస్త్రాలు కలిగివున్న అమెరికా యుద్ధ నౌకలు జపాన్ రేవుల కు వస్తున్నట్లు ఇటీవల వెలువడిన వార్తల పట్ల జపాన్ ప్రజలకు కలిగిన భయాందోళనలు తొలగించే లక్ష్యముతో ఫోర్డ్, తనాకాలు తమ సంయుక్త ప్రకటనలో పై విధంగా తెలిపినట్టు పరిశీలకులు భావిస్తున్నారు.

అణ్వస్త్రాలు లేని దేశాలను అణ్వస్త్ర దేశాల ప్రమాదం నుంచి రక్షించవలసిన బాధ్యతను తమ ఉభయ ప్రభుత్వాలు గుర్తించినవని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ప్రకటన విడుదల కావడానికి ముందు కూడా ఫోర్డ్, తనాకాలు నేటి ఉదయం కలుసుకుని సంభాషణలు జరిపారు.

అమెరికా జపాన్‌లు అన్ని సమస్యలపైనా ఎప్పటికప్పుడు పరస్పరం సంప్రతింపులు జరుపుకోవాలనిఇద్దరునాయకులుఅంగీకరించారు.

దిగువ అస్సాంలో పలుపట్టణాల్లో అల్లర్లు; పోలీస్ కాల్పులు: పదిమంది మృతి

గౌహతి, నవంబరు 20: దిగువ అస్సాంలో గోల్పారా జిల్లాలో నిన్న పలు ప్రాంతాలలో మైదాన జాతుల మైనారిటీలు, పోలీసులు మధ్య జరిగిన తీవ్రమైన కొట్లాటల్లో ఎనిమిది మంది మరణించినట్టు, 100 మందికి పైగా గాయపడినట్టు వార్తలు వచ్చాయి. మరణించిన వారిలో ఆర్గులు మైదాన జాతుల వారు, యిద్దరు పి. ఆర్. పి. తరగ సభ్యులు. గాయపడిన వారిలో ఉపాధ్యాయులు వారు వున్నారని తెలుస్తున్నది.

అస్సాంలో మైదాన జాతులవారు వున్న ప్రాంతాలలో గల పాటశాలల్లో అస్సామీ భాషకు బదులు రోమన్ లిపిని ప్రవేశపెట్టాలని నిన్న తెగల వారు తీవ్ర ఆందోళన మొదలు పెట్టారు.

గోల్పారా జిల్లాలోని దుబినిలో సబ్ డిప్యూటీ కలెక్టరు కార్యాలయం వద్దకు వచ్చిన 10 వేల మంది సాయుధ దేశవాసులు చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరుపగా ముగ్గురు తెగలవారు అక్కడికక్కడే మరణించారనీ మరో నిమగురికి తుపాకి గుండు దెబ్బలు తగిలాయనీ అధికార వార్తల పలన తెలుస్తున్నది.

అంతకు ముందు కోపోద్రిక్తులైన ప్రజలు జరిపిన దాడులతో పదిమంది పోలీసులు తీవ్ర గాయాలపాలు తగిలాయి. పోలీసులు పరిస్థితిని అదుపులోనికి తెచ్చినప్పటికీ ఆ ప్రాంతంలో యింకా ఉద్రిక్త స్థితి కొనసాగుతూనే వుంది.

ఈ నెల 18 వ తేదీన సిడ్లి పట్టణంలో ప్రారంభమైన యీ ఆందోళన నిన్న బిజిని, కాక్రజుబార్, బొంగైగాన్, సబుల్‌గ్రామ్‌లకు వ్యాపించింది. 18 వ తేదీన సిడ్లిలో ఆందోళన కారులపై పోలీసులు జరిపిన కాల్పులలో ఇద్దరు తెగవారు మరణించారు. సిడ్లిపట్టణంలో రెండు వేల మంది ఆందోళనకారులు ఆయుధాలతో ప్రభుత్వ కార్యాలయాలపై దాడి చేశారు. నిన్న పలు పట్టణాలలో కూడా నేలాది ఆందోళన కారులు సబ్‌డివ్యూటీ కలెక్టర్ల కార్యాలయాలపై, బి. డి. ఒ. కార్యాలయాల పై దాడులు జరిపారట.

"మళ్లా మధ్య మధ్య ఈ ఆకలి చావుల వార్త లేవిటి సార్ !"

విమానంకూలి 77 మందిమృతి

జైరోది, నవంబరు 20: జోహాన్స్‌బర్గ్ వెడుతున్న లుఫ్తాన్సాబోయింగ్ 747 జంబో జెట్ విమానం నేడు జైరోది విమానాశ్రయంనుంచి బయలుదేరిన కొద్ది నిముషాలలో కూలిపోయిందని విమానాశ్రయం వర్గాలు చెప్పారు.

ఈ ప్రమాదంలో 77 మందిమరణించినట్టు వైమానిక సంస్థ ప్రతినిధి చెప్పారు.

ఈ లుఫ్తాన్సా జెట్ విమానం భారతకాలమానం ప్రకారం తెల్లవారుజామున రెండు గంటలకు ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి జైరోది వచ్చింది. ఈ విమానం మళ్లీ జైరోదినుంచి భారత కాలమానం ప్రకారం ఉదయం 10.20 గంటలకు జోహాన్స్‌బర్గ్

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. కార్తిక శు. పంచమి:
1974 వ సం. నవంబరు 21 గురువారం
గురు: శు. పంచమి: ప. 2.54, ధనిష్ఠ: ఉ. 6.03, వర్జ్యం: ఉ. 7.36 మొదలు 9.23 వరకు.

1974 వ సం. నవంబరు 22 శుక్రవారం
శుక్ర: శు. షష్ఠి: సా. 5.23, శతభిషం: 24.00, వర్జ్యం: ప. 2.05 మొదలు 3.52 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకుమీ
పరాయణము పరమ ధర్మపథముం జెల్సన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. కార్తిక శు. పంచమి:
గురువారం

కొత్త గోదావరి వంతెన

—:o:—

గోదావరి రోడ్డు—రైలు వంతెన ప్రారంభోత్సవం సందర్భంలో రాష్ట్రపతి శ్రీ ఫకృద్దీన్ ఆలీ అహ్మద్ ఆంధ్రప్రదేశ్ ప్రజలని కొనియాడారు. భారతదేశంలో జరిగిన జాతీయోద్యమా లన్నిటిలోనూ తెలుగువారు ప్రముఖ పాత్ర వహించారని ఆయన అన్నారు. ఈ సందర్భంలో శ్రీ అహ్మద్ కీ. శే. కందుకూరి వీరేశలింగం పంతులుగారిని స్మరించారు. వీరేశలింగంపంతులు గారు గోదావరి ప్రాంతంవారని ఆయన శ్రోతలకి గుర్తు చేశారు. రాష్ట్రపతి ప్రసంగాలలో అతిశయోక్తి ఏమీ లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రజలలో జాతీయ చైతన్యానికి ఎప్పుడూ కొరత లేదు. సంఘ సంస్కరణ విషయంలో కూడా ఆంధ్రులు ఎప్పుడూ అందరికీ ముందే ఉంటూ వచ్చారు. నాటికీ నేటికీ కూడా తెలుగువారు తమ పురోగమనాన్ని ఎన్నో విధాలుగా ప్రదర్శిస్తూ ఉన్నారు. తమ ఐకమత్యాన్ని కూడా అందరికీ కనిపించేట్లు ప్రదర్శించగలిగితే మరింత ప్రశంసని అందుకొనగలరనటంలో సందేహం లేదు. శ్రీ అహ్మద్ గోదావరి వంతెన జాతీయ సమయిక్యత కొక చిహ్నం అన్నారు. అది ఆంధ్రుల సమయిక్యతకి కూడా చిహ్నం రావాలని కోరుకొనినవారు ఉండరు. రు. 12.22 కోట్ల ఖర్చుతో కట్టబడిన గోదావరివంతెన సమయిక్యతకే కాక సాంకేతిక నైపుణ్యానికి కూడా ఒక గొప్ప చిహ్నం భారతీయులు వారిలో తెలుగువారు తమ నైపుణ్యంతో ఎటువంటి వారిలోనయినా సంభ్రమాశ్చర్యాలని కలిగించగలిగిన నిర్మాణాన్ని ఎన్నో కష్టాలని ఎదుర్కొంటూ పూర్తి చెయ్యగలిగారు. శ్రీ అహ్మద్ స్వయంగా చెప్పినట్లు ఇతర ప్రాజెక్టుల అవసరాల కోసం గోదావరి వంతెన కట్టడంలో ఆలస్యం కొంత అయింది. ఈ ఆలస్యాన్ని అందరూ ఓర్చుతో సహించారు. కొత్త వంతెన రవాణా సమస్య లెన్నిటినో పరిష్కరించగలదని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. గోదావరి డెల్టా పాంతం వారికి వంతెనలు ఇంతకి ముందే ఏర్పరచటం జరిగింది. ఇప్పుడు కలకత్తాకి సరాసరిగా పోయే వారికి గోదావరిమీది వంతెన కొత్త సౌకర్యం కలిగిస్తోంది. ఈ మహత్తర నిర్మాణంలో పాలుగొన్నవారందరూ ఎంతయినా ప్రశంసనీయులు.



రామగుండం ఎరువుల కర్మాగారంలో ఏర్పాటు చేస్తున్న యూరియా సింథసిస్ రియాక్టర్

రామగుండం ఎరువులఫ్యాక్టరీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కరీంనగర్ జిల్లా రామగుండం వద్ద భారతప్రభుత్వ ఎరువుల సంస్థ ఆధ్వర్యాన నిర్మింపబడుతున్న ఎరువుల కర్మాగారం దేశ సస్య నిష్పన్నంలో ప్రధాన భూమిక నిర్వహించనున్నది.

సుమారు రు. 137 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే రామగుండం ఎరువుల కర్మాగారంలో 1976 జులై నుండి ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

ఇప్పుడు దాదాపు 4 వేల మంది కార్మికులు సివిల్ పనులలో నిమగ్నులై ఉన్నారు. సివిల్ పనులు 1975 మే నాటికంతానికి పూర్తికాగలవు.

కర్మాగారం జనరల్ మేనేజరు శ్రీ పి. ఎల్. కుత్రెజా రామగుండంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ బొగ్గు నరఫరాకు సింగరేణి కాలరీస్ సంస్థతో త్వరలో ఒప్పందాలు చేసుకోవడం జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిర్మాణం పని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నట్లు తెలుస్తోంది.

కర్మాగారానికి రోజుకి కోటిన్నర గాలనుల నీరు సరఫరా చేసే గోట్టాలను 120 మైలో మీటర్ల నిడివిలో వెలకొల్పే కార్యక్రమం 15 మాసాలోపల్ పూర్తి అవుతుంది. ఇంతవరకు 75 కోట్ల రూపాయల మేరకు వ్యయపరచబడింది. నిర్మాణం 1971లో ప్రారంభమయింది.

కర్మాగారానికి రోజుకు 50 మెగావాట్ల విద్యుత్, సాలుకు 10 లక్షల టన్నుల బొగ్గు అవసరం. కర్మాగారంలోని అధిక భాగం యంత్రాలు అవిరిలో నడుపబడుతాయి.

కర్మాగారంలో రోజుకు 900 టన్నుల అమోనియా, 1500 టన్నులయూరియా ఉత్పత్తి అవుతాయి. సుమారు 300 లోజులు ఉత్పత్తి జరుగుతుంది. కర్మాగారంపూర్తి అయ్యేసరికి 1800 మందికి ఉపాధి అభిస్తుంది. ప్రస్తుతం ఉన్న సాంకేతిక సిబ్బందిలో 86 శాతం, సాంకేతికులు కానివారిలో 97 శాతం, నైపుణ్యం లవసరం లేని సిబ్బంది సూరు శాతం స్థానికులే ఉన్నారని జనరల్ మేనేజర్ అన్నారు.

కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే ఎరువులు నింపడానికి రోజుకు 30 వేల సార, పాలిథిన్ సంచులు అవసరం. ఇందు కోసం సమీపంలో నార మిల్లు నెలకొల్పితే ప్రయోజనకరంగా ఉంటుంది. 30 వేల టన్నుల ఎరువులు (15 రోజుల ఉత్పత్తి) నిల్వ చేసే గిడ్డంగి నిర్మాణం పూర్తి అయింది. రైల్వే సైడింగ్‌లు కూడా ఏర్పాటు అయ్యాయి.

రామగుండం ఎరువుల కర్మాగారం ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి ఆశా కిరణం అనడంలో సందేహంలేదు.

ముందినన్నుపుగా ప్రసంగంలో నిర్మింపబడుతున్న ప్రధాన కర్మాగారం ఇదేనని అన్నారు.

దాదాపు 43 కోట్ల రూపాయల, విలువగల యంత్రాలను పశ్చిమజర్మనీ చెకోస్లవేకియా, ఇటలీకి చెందిన కొన్ని సంస్థలుండి సాంకేతిక సహకారం కోసం, యంత్రాల కొనుగోలు కోసం ఒడంబడికలు చేసుకున్నారు. మిగిలిన యంత్ర సామగ్రి కోసం దేశంలోని 20 ప్రభుత్వ రంగం ప్రైవేట్ పరిశ్రమలకు లక్ష్యాలు ఇవ్వబడినవని, వారి నుండి యంత్ర పరికరాలు సప్లయి కావడంలో జాప్యం జరుగుతున్నదని శ్రీ కుత్రెజా వివరించారు.

కర్మాగారానికి అవసరమైన నీటిని గోదావరి నుండి సరఫరా చేసేందుకు రాష్ట్రప్రభుత్వంతో ఒప్పందం చేసుకొన్నట్లు ఆయన తెలిపారు.

కర్మాగారానికి అవసరమైన బొగ్గు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

షెడ్యూల్డ్ కులాల సమస్యలపై ప్రభుత్వ నిర్లిప్తత

— రాజ్యసభలో ఆరోపణ

న్యూఢిల్లీ, నవంబరు 20: కేంద్ర లోక్సభ ప్రభుత్వాలు షెడ్యూల్డ్ కులాలు, తెగల కమీషనర్ సిఫార్సులపట్ల 'నిర్లక్ష్యధోరణి' ప్రదర్శిస్తున్నాయని నేడు రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెసు సభ్యులు కూడా ఆరోపించారు.

1971—72, 1972—73 సంవత్సరాలకుగాను కమీషనర్ సమర్పించిన నివేదికపై నాలుగు గంటలపాటు జరిగిన చర్చ సంవర్షంగా ఈ విమర్శ వచ్చింది. చర్చ ఇంకా పూర్తికాలేదు.

ఈ చర్చ కేవలం 'దిటానిపే తతంగం' వంటిదని కొందరు సభ్యులు అభివర్ణించారు. కమీషనర్ సిఫార్సులపట్ల, పార్లమెంటులో వ్యక్తం చేయబడిన సాధిత బాధకాలను గాని అధికారులు పట్టించుకోకపోవడంపట్ల వారు తమ నిస్పృహను వెల్లడించారు.

హరిజనులను వేధిస్తూండటం, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు తగినంతగా విద్యా సదుపాయాలు కల్పించకపోవడం, నిర్దార్థి వేతనాలు చెల్లించడంలో జాప్యం చేయడం, ఆదివాసులను అటవీశాఖ అధికారులు వేధిస్తూండటం, ప్రభుత్వ సర్వీసులలో వెనుకబడిన తరగతుల అభ్యర్థులను రిక్రూట్ నిమకొనడం పట్ల అధికారులు వ్యతిరేక వైఖరి ప్రదర్శిస్తూండటం మొదలైన సమస్యలను చర్చ సందర్భంగా సభ్యులు ప్రస్తావించారు.

శ్రీ ఎస్.జి. గోరే (ఎస్.సి.) ప్రసంగిస్తూ ఆదివాసులు, హరిజనుల సమస్యలు సత్వరం పరిష్కరించేందుకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కోరారు.

శ్రీ ఎస్. ఎస్. మరియస్వామి (డి.ఎం.కె) మాట్లాడుతూ. దేశంలో కులవ్యవస్థను రద్దు చేయడానికి అధికారపక్షం కాయరిమితిలో కూడిన ఒక కార్యక్రమాన్ని చేపట్టాలనీ, వెనుకబడిన తరగతులవారికి ఇళ్ల నిర్మాణ విషయంలో తగినసాయం ప్రభుత్వం నెలకొల్పిన అదర్శాన్ని అనుసరించవలసిందిగా కాంగ్రెసు ముఖ్యమంత్రులకు సలహా ఇవ్వాలనీ సూచించారు.

శ్రీ టి. కె. పరేఖ్ (జనసంఘం) ఆదివాసులను సమకూర్చబడుతున్న విధి వారికి అంతగా ఉపయోగపడటంలేదన్నారు. విద్యావిధానంలో సమూలమైన మార్పులు చేయాలనీ, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు సకాలంలో విద్యార్థి వేతనాలు అభించజేయాలనీ సూచించారు. ఆదివాసులను అటవీశాఖ అధికారులు వేధిస్తున్నారని ఆయన ఫిర్యాదు చేశారు.

శ్రీ దేవరాజఉరసేల్ (కాంగ్రెసు) ప్రసంగిస్తూ, దేశ సమైక్యత, సమగ్ర, షెడ్యూల్డ్ కులాల, తెగల ప్రజల సంక్షేమంపై ఆధారపడి ఉన్నదన్నారు. ఈ తరగతులకు చెందిన ప్రజలు ఇప్పటికీ సాంఘికంగాను, ఆర్థికంగాను వెనుకబడేవున్నారనీ, వీళ్ల తరఫున కమీషనర్ నివేదికలను పార్లమెంటుకు సమర్పిస్తూవున్నా వాటి అమలుకు సంబంధించిన నివేదికలు ప్రభుత్వం సభనారియుంచు ఉంచడంలేదని విమర్శించారు.

శ్రీ నిహార్‌ఘోష్ (సి. పి. ఐ. ఎం.) మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల ప్రజలను సమీకరించినట్లు ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ సవర్ణులు ఇప్పటికీ హరిజనులను హింసిస్తూనే ఉన్నారన్నారు. నేరస్థులను మంత్రులు, అధికారులు కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు.

రాష్ట్రపతి ఉద్బోధ

(1వ పేజీ తరువాయి)

భాన్ని మళ్లీ పుంజుకోవాలి. ప్రతి గ్రామీణుడు సౌఖ్యప్రదమైన జీవనం సాగించగలిగేందుకు వీలుగా మన అర్థికాభివృద్ధి ఫలితాలు గ్రామ సీమలకు అందేట్లు చూడాలి. దీనికి దేశంలోని స్త్రీ, పురుషులందరి మద్దతు సహకారం అవసరం. ఇది మనకొక సవాలుతో కూడిన లక్ష్యం. ఈ సవాలును సాహసంతో ఆత్మ విశ్వాసంతో ఎదుర్కొందాం.

"నాకు హృదయ పూర్వకంగా మీరు ఇచ్చిన స్వాగతానికి నా కృతజ్ఞతలు. ఆంధ్ర ప్రజలందరూ మరింత సుఖ సౌభాగ్యాలతో వర్ధిల్లాలని నేను ఆకాంక్షిస్తున్నాను!"

ముఖ్యమంత్రి ప్రసంగం

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తమ ప్రసంగంలో వచ్చే నాలుగేండ్లలో గోదావరి బారాజ నిర్మాణం కూడా పూర్తి చేయడానికి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నదని వ్యాఖ్యానించారు.

అధికోత్పత్తి సాధనకు నాగార్జునసాగర్, పోచంపాడు, పంచధార ప్రాజెక్టులను త్వరితంగా పూర్తి చేయడానికి కేంద్రం తగు సహాయం చేయాలని అభ్యర్థించారు. కొత్త గూడెం, శిలేరు, శ్రీశైలం, విద్యుత్ ప్రాజెక్టులను నిర్మించటానికి కేంద్రం ఎక్కువ సహాయం చేసేట్లు వత్తిడి చేయగలమని ప్రకటించారు. గోదావరి రైలురోడ్డు వంతెన నిర్మాణంలో అద్భుత ప్రతిభను ప్రదర్శించిన ఇంజనీర్లను, సాంకేతిక నిపుణులను, కార్మికులను ముఖ్యమంత్రి అభినందించారు.

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీఅహ్మద్‌కి ఆంధ్రప్రజలే ప్రజలపట్ల అభిమానానికి ముఖ్యమంత్రి కృతజ్ఞత తెలిపారు.

గోదావరి డెల్టాలో ఈ ఏడాది దాన్యా సాగుకు 1 లక్ష 87 వేల ఎకరాలకు అదనంగా మంజూరు చేయబడినట్లు ఆయన తెలిపారు.

రైల్వే మంత్రి శ్రీ ఎస్. ఎస్. నిజాతను ప్రసంగంలో బీదిపగర్—నడికూడి రైలు మార్గం నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయగలమని, ప్రజలు ఈ విషయంలో అసహనం చెందనవసరం లేనిదని హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఈ వంతెన ప్రారంభోత్సవం స్వర్ణ యుగమని అభినందించారు.

రాష్ట్రపతి శ్రీ అహ్మద్ ఈ కార్యక్రమం అనంతరం తిరిగి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ వెళారు.

రాష్ట్రపతి పర్యటన

21-11-1974 గురువారం
శక సం. 1896 కార్తికమాసం 30

★ మేషం : వృత్తిలో ప్రయోజనంగల సంభాషణలు జరుగగలరు. పుణ్యకార్యాలు చేస్తారు.

★ వృషభం : రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి.

★ మిథునం : మీ రాబోయే పనులను స్వతంత్రమైన వ్యతిరేకిస్తారు. సాహసిక వ్యవహారాల్లో మమ్మల్ని వ్యతిరేకిస్తారు. ఆరోగ్యం బాగుంటుంది.

★ కర్కాటకం : మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. మీకు వ్యవహారాలు లాభిస్తాయి.

★ సింహం : అనుకున్నదానికి సందర్భాలు కలుగుతాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు.

★ కన్య : వ్యాపారంలో నూతనమార్గాలు లభిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి.

★ తుల : మీ కార్యక్రమాలు అడాపుడిగా సాగుతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

★ వృశ్చికం : ప్రయాణాలు ఫలిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. విరోధులు శత్రువుల్లో పాల్గొంటారు.

★ ధనుస్సు: వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ప్రయాణంద్వారా కార్యసాధనచేస్తారు.

★ మకరం : మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు.

★ కుంభం : లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. వృత్తిలో శ్రమ కలుగుతుంది.

★ మీనం : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

— మహేష్

మాడూరినమస్య

ముదుదాం మట్టిరోడ్డు

(10రూ.లుబహుమతిపొందినలేఖ)

మా పూరికి పంచాయితీవారు మట్టి రోడ్డు వేయించారు. అది పూర్తిగా పాడయి గుంటలుపడి, నీరు నిలిచి రాళ్ళు ఒక సమస్యగా తయారయ్యాయి. కోరాడ అప్పారావు, బి. రామ్. తరగతి, ముదుదాం, పంటితాటిపాడు, విజయనగరం తాలూకా, విశాఖజిల్లా.

తాతావారిపాలెం రేడియో

తాతావారి పాలెంలో రేడియోమోగదు. పంచాయితీ వారు, ఇంజనీరు తగు చర్య తీసుకోవాలి.

వాకా రామకృష్ణరావు(జి.ఇ.డబుల్యూ) తాతావారి పాలెం, సూరేపల్లి, పోస్టు, రేపల్లె తాలూకా, గుంటూరుజిల్లా.

వంగనూరు దీపాలు

వంగనూరుకి కరెంటు వచ్చి ఎనిమిది సంవత్సరాలయింది. వీధి దీపాల స్తంభాలకి కరెంటు దీపాలు లేవు.

ఎ. సి. పుల్లారెడ్డి ఆజ్జగుట్ట వెంకటరెడ్డి కుమారుడు, వంగనూరు గ్రామం, చిత్తూరు తాలూకా అ. జి.

చిత్ర విచిత్రం
శ్రీకాన్

'చటర్జీ పథకం'

సంయుక్తసేను ముఖర్జీ. సమీప అర్థ్రికి అధినేత. బేబుబొంగ కళకుడు. టేస్ట్‌ఫుల్గా నిరాకరుంతుడు. కుటుంబంలో చిత్రాలు నిర్మించుటంలో దిట్ట అని యిప్పుడు తీస్తున్న "బేబుబొంగ" చిత్రం నిరూపిస్తుంది.

హీరో శోభన్‌బాబు అంటే చాలాయిష్టం. ఆయనతో మాత్రమే చిత్రాలు తీయాలన్న అలంపుపుట్టి సమసి. మంచి భావాలు పుట్టి స్థిరత్వ. మంచితనం పుట్టి పుత్రమడు.

తనేమా, ఈ మధేమా అనుకునినిర్మిస్తున్న చిత్రం. హిట్ గావడానికి రాజలసిన పట్టి సమకూర్చుకొంటున్నారు.

ఎవరూ వెళ్లని ప్రదేశానికి ఆపుడోర్ వెళ్లాలనుకొంటున్నారు. ఎవరి చిత్రంలో రని స్టైట్లను పెట్టదలిచారు. అందరికి నచ్చే ఆంశాలను తన చిత్రంలో జొప్పించారు. విక్టరీ మధుసూధనరావు, వెంకటరత్నం, చక్రవర్తి, శోభన్‌బాబులాంటి వుద్దండులుంటే చటర్జీ ప్లానుకు తిరుగెక్కడది?

మహారాష్ట్ర మునిసిపల్ ఎన్నికలు

కాంగ్రెసు వెనుకంజ

బొంబాయి, నవంబరు 20 : మహారాష్ట్రలో జరిగిన పురపాలక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు 16 పట్టణాలలో మాత్రం అధికారంలోనికి వచ్చింది. రాష్ట్రంలోని 193 పురపాలక సంఘాలకు ఇంత వరకు 142 సంఘాల ఫలితాలు ప్రకటించబడ్డాయి.

ఎన్నికైన వారిలో అత్యధికులు ఇండిపెండెంట్లు. వీరు 106 పురపాలకసంఘాల అధ్యక్ష పదవులను హస్తగతం చేసుకున్నారు.

ఈ ఎన్నికలు కొత్త చట్టం ప్రకారం జరిగాయి. అధ్యక్షులను, కౌన్సిలర్లను వేటర్లే ఎన్నుకున్నారు.

—:o:—

విజయవాడలో పిల్లలకు ఉచితంగా పాలు సరఫరా

విజయవాడ, నవంబరు 20 : ఈ పట్టణ పురపాలక సంఘం తన మాతాశిశుసంక్షేమ కేంద్రాలు, పాఠశాలల ద్వారా ప్రత్యేక పౌష్టికాహార కార్యక్రమం క్రింద పిల్లలకు ఉచితంగా లొట్టెలను సరఫరాచేస్తోంది. పట్టణంలోని 40 కేంద్రాలలో 10 వేల మంది పిల్లలకు లొట్టెలిస్తున్నారు. ఈ పిల్లలకు దశలవారి పద్ధతిలో ఉచితంగా పాలను సరఫరా చేయాలని పట్టణంలోని పాలపాడిఫార్మర్స్ యూనియనులు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ స్కీమ్‌కి సమితి శిశు సంక్షేమసమితి వారు ఇస్తున్న సహకారం క్రింద పిల్లలకు పాలు ఇస్తారు.

ప్రస్తుతం పంచి, విద్యాధరపురం, పటమట నగర్, వించిపేట, అట్టిపేట, సత్యనారాయణపురం, కృష్ణలంక సీతారామపురం, గ్రేనిడానమహాల్ ఎదుటగల పురపాలక మాతా శిశుసంక్షేమ కేంద్రాలలో పాలు ఇచ్చే ఏర్పాటు చేశారు.

హరిజన, వెనుకబడిన వర్గాల ఆర్థికాభివృద్ధి:

నందిగామ సభలో జిల్లా కలెక్టరు హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

